ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నగర వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాలు, ప్రధాన కూడళ్లు, రాజకీయ, ప్రజా సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల సేవలు, త్యాగాలను గుర్తుచేశారు. వారి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్


హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, అధికారులు


జిల్లా కోర్టు ఎదుట జాతీయ జెండా ఎగురవేస్తున్న వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ.నిర్మలా గీతాంబ


కుడా కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్


కేంద్ర పురావస్తు శాఖ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో దేవాదాయ శాఖ, పురావస్తు శాఖ సిబ్బంది


నిట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ


స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులు అందుకున్న వారితో పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ


వరంగల్ ధార్మిక భవనంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, పాల్గొన్న సిబ్బంది


జాతీయ జెండాను ఎగురవేస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మాజీ మేయర్ గుండా ప్రకాష్‌రావు


శ్యామల దుర్గాదాస్ కాలనీలో జెండా ఎగురవేస్తున్న కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నల్లాని శ్రీనివాస్


హనుమకొండ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి


వరంగల్ శివనగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల రవి, నాయకులు


కాంగ్రెస్ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు


శివనగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, పక్కన నాయకులు


బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్


సీపీఐ హనుమకొండ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ


కాజీపేట రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జెండావిష్కరణలో రైల్వే అధికారి సూర్యనారాయణ, కమిటీ సభ్యులు


కాజీపేట చౌరస్తాలో ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లతో కలిసి స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ట్రాఫిక్ ఎస్సై సంపత్


హసన్‌పర్తి: సత్యసాయి కాలనీలో..


జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పన చేస్తున్న టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్, తదితరులు

క్లుప్తంగా

నేడు గోపూజలు



హన్మకొండ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ వరంగల్ శాఖ ఆధ్వర్యంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా శనివారం గోపూజలు నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు హనుమకొండ బాలసముద్రం కూరగాయల మార్కెట్‌లోని శ్రీలక్ష్మిగణపతి దేవాలయం వద్ద కార్యక్రమ ప్రచార బ్యానర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. శ్రీలక్ష్మిగణపతి దేవాలయంలో శనివారం గోపూజ చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో టీటీడీ కల్యాణ మండపం మేనేజర్ కనపర్తి రఘువీర్, కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడిగా శ్రీశైలం



కేయూ క్యాంపస్: తెలంగాణ జాగృతి హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ పర్లపెల్లి శ్రీశైలం నియమితులయ్యారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాకతీయ యూనివర్సిటీ వేదికగా నిర్వహించిన ఉద్యమ పోరాటంలో, తెలంగాణ జాగృతిలో క్రియాశీలకంగా పనిచేస్తున్న తనను తెలంగాణ జాగృతి నేత కల్వకుంట్ల కవిత గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించారని శ్రీశైలం తెలిపారు.

శ్వేతార్కుడికి ప్రత్యేక అలంకరణ



కాజీపేట: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు జరిపించారు. మూడు రంగులతో అలంకరించిన శ్వేతార్కుడిని భక్తులు దర్శించుకున్నారు.

సేవ చేసిన వారిని ప్రజలు మరువరు



హసన్‌పర్తి: సేవ చేసిన వారిని ప్రజలు ఎన్నడూ మరువబోరని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్‌లో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన మేకల రవీందర్‌ను హసన్‌పర్తి మండల కేంద్రంలో మేకల వంశ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ శేష జీవితాన్ని సేవా కార్యక్రమాల్లో గడపాలన్నారు. కార్యక్రమంలో మేకల వంశస్తుల అధ్యక్షుడు మేకల యుగంధర్, ప్రధాన కార్యదర్శి మేకల సిద్దార్థ, బొక్క కుమార్, బోడ యుగంధర్, బోడ బాబు, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తడి వద్ద బ్రిడ్జి నిర్మించాలి



కాజీపేట రూరల్: కాజీపేట 48వ డివిజన్ దర్గా చెరువు మత్తడి వద్ద బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య డిమాండ్ చేశారు. దర్గా చెరువు మత్తడిని నాయకులు శుక్రవారం సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో చెరువు మత్తడితో భట్టుపల్లి, కొత్తపల్లి, అమ్మవారిపేట, గాంధీనగర్, బియాబాని నగర్, బుడిగ జంగాల కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆస్పత్రికి వెళ్లే రోగులు, స్కూళ్లు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, అత్యవసర పరిస్థితులలో వెళ్లే ప్రజలు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని పేర్కొన్నారు. చాలా మంది కిందపడి ప్రమాదాల బారిన పడుతున్నారని ఆరోపించారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కారు ఉపేందర్, జంపాల రమేష్ పాల్గొన్నారు.బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కారు ఉపేందర్, జంపాల రమేష్ పాల్గొన్నారు.

సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

హసన్‌పర్తి: అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు పెద్దపీట వేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన గిన్నారపు రవీందర్‌కు వైద్య చికిత్స నిమిత్తం రూ.3.5 లక్షల విలువైన ఎల్‌ఓసీ పత్రాన్ని హసన్‌పర్తి మండల కేంద్రంలో శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు వీసం సురేందర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, దేవస్థాన మాజీ చైర్మన్లు శ్రీనివాస్, జె.రవీందర్, ధర్మకర్తలు సురేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

పౌరులు దేశభక్తి కలిగి ఉండాలి


తిరంగా ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు

హన్మకొండ: ప్రతీ పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్‌రెడ్డి అన్నారు. హనుమకొండ దీన్‌దయాళ్ నగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయం నుంచి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు నాయకులు, కార్యకర్తలు జాతీయ పతాకాలతో శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకోవడం తమ కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, నాయకులు డాక్టర్ పగడాల కాళీప్రసాద్, దొంతి దేవేందర్ రెడ్డి, డాక్టర్ పెసరు విజయ్ చందర్‌రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, డివిజన్, మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వైద్యశాఖ స్టాల్‌లో బీపీ పరీక్ష చేయించుకుంటున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పక్కన వరంగల్ కలెక్టర్ సత్యశారద, తదితరులు


వేడుకలను వీక్షిస్తున్న ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు


వేడుకలకు హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు


డ్రోన్‌ను పరిశీలిస్తున్న మంత్రి సురేఖ, హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్, సీపీ సన్‌ప్రీత్‌సింగ్

జర్నలిస్టుల సంక్షేమమే ముఖ్యం


జెండావిష్కరణలో నాగరాజు, తదితరులు

నయీంనగర్: జర్నలిస్టుల సంక్షేమమే ముఖ్యమని, వారి చిరకాల వాంఛను తీర్చేవిధంగా పనిచేస్తామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య అన్నారు. బాలసముద్రం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో జాతీయ జెండాను వేముల నాగరాజు ఆవిష్కరించారు. అనంతరం నాగరాజు, బొల్లారం సదయ్య మాట్లాడుతూ సభ్యులకు మేలు చేసే క్రమంలో వచ్చే అడ్డంకులను అధిగమిస్తామని, డిసెంబర్‌లోగా ఇచ్చిన హామీలను పూర్తిచేసి చిత్తశుద్ధిని నిరూపించుకుంటామన్నారు. 10 రోజుల్లో సభ్యులకు ప్రైవేట్‌లో ఇళ్ల స్థలాల విధివిధానాలు ఖరారు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు సంఘాల నాయకులు గాడిపెల్లి మధు, గడ్డం కేశవమూర్తి, తోట సుధాకర్, సోమ నర్సయ్య, జర్నలిస్టులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఎల్కతుర్తి : మండలంలోని దండేపల్లి గ్రామ శివారులోని కుంట కట్టపై పేకాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. దండేపల్లి శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు ఎస్సై చెప్పారు. ఎల్లబోయిన రాజు, ఎల్లబోయిన శ్రీనివాస్, పట్టెం రాజు, లోకిని భద్రయ్య, చిలుక దేవేందర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుంచి మూడు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు, పేక ముక్కలతో పాటు రూ.9,055 నగదును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు.

బిల్ కలెక్షన్ ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ: రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ బిల్ కలెక్షన్ ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్ఈఈయూ) –327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ డిమాండ్ చేశారు. హనుమకొండ వడ్డెపల్లి రోడ్డులోని టీఎస్ఈఈయూ –327 కార్యాలయం పల్లా రవీందర్ రెడ్డి భవన్‌లో విద్యుత్ బిల్ కలెక్షన్ ఏజెంట్ల రాష్ట్ర స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీజీ ఎన్పీడీసీఎల్, టీజీ ఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్న ఏజెంట్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. బిల్లుల వసూళ్ల ద్వారా విద్యుత్ సంస్థలకు ఆదాయం సమకూరుస్తున్న ఏజెంట్లపై చిన్నచూపు చూడడం తగదన్నారు. బిల్ కలెక్షన్ ఏజెంట్లకు విద్యుత్ యాజమాన్యం ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఆర్టిజన్లుగా గుర్తించాలని సూచించారు. ఏజెంట్లు కరుణాకర్, రవికుమార్, దేవిరెడ్డి నవీన్, రజిత, రాజశ్రీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇనుగాల శ్రీధర్

ఘనంగా సంగీత నృత్యోత్సవం



ఖిలా వరంగల్: వరంగల్ స్టేషన్ రోడ్డులోని రాధాకృష్ణ గార్డెన్‌లో బజ్జూరి ఆర్గనైజేషన్, కృష్ణ సొసైటీ అధ్యక్షుడు బజ్జూరి పూర్ణచందర్, కాకతీయ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి సాహిత్య, సంగీత, నృత్యోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా కేయూ ప్రొఫెసర్ వి.తిరుపతియ్య హాజరై బజ్జూరి పూర్ణచందర్, సాంస్కృతిక నృత్య కళాకారులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి సాహిత్య, సంగీత నృత్యాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కళాకారులు నృత్యాలను ప్రదర్శించారు. శ్రీకృష్ణ జన్మ వృత్తాంతాన్ని కళ్లకు కట్టినట్లు కళాకారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

భర్తను చంపాలని భార్య కుట్ర

రామన్నపేట: భర్తను చంపాలనే ఉద్దేశంతో భార్య దాడి చేయించిన ఘటన నగరంలోని రామన్నపేటలో చోటు చేసుకుంది. మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేటకు చెందిన గంగరబోయిన రాజును అతని భార్య పద్మకు జమ్మికుంటకు చెందిన సందీప్‌తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో తన భర్తను చంపాలని ఆమె పన్నాగం పన్నింది. ఈనెల 14న పోతననగర్‌లోని డంపింగ్ యార్డు వద్ద సందీప్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తులు కలిసి రాజుకు మద్యం తాగించి, ఆ తర్వాత కర్రలతో దాడి చేయగా రాజు స్పృహ కోల్పోయాడు. ఈ విషయంపై రాజు తల్లి గంగరబోయిన విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ఎస్సై శివకృష్ణ విచారణ చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ వివరించారు.

బంజారా కాలనీలో తీజ్

హన్మకొండ: హనుమకొండ రాంనగర్ బంజారా కాలనీలో తీజ్ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం గోధుమలతో కూడిన బుట్టల్లో యువతులు నీరు పోసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బంజారా కాలనీ కమిటీ గౌరవాధ్యక్షుడు ధరావత్ భాను నాయక్, ధరావత్ బిందు, భూక్య అంజలి, గుగుగులోత్ రమ, లావుడియా సౌమ్య, రజావత్ హీరన్, పావని, భూక్య రాము నాయక్, గుగులోతు గోపాల్, ధరావత్ సీతారాం, లావుడియా బాలు నాయక్, బానోత్, మోహన్, గుగులోతు శంకర్ పాల్గొన్నారు.


తీజ్ ఉత్సవాల్లో యువతులు, భాను నాయక్